www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం । 4 । ఏప్రిల్ । 2026







# కట్టుదిట్టంగా క్యాతన్‌పల్లి ఎన్నిక

- ముని్సపాలిటీ పరిధిలో సెక్షన్ 163 అమలు
- ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆంక్షలు
- ఎన్నికల వేళ కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

# అంజన్న సన్నిధిలో ప్రసాదం చిచ్చు







**జగిత్యాల, అక్షిత బ్యూరో:**
గంటల తరబడి క్యూ లైన్లో భక్తులు వేచి ఉన్నా లడ్డూ ప్రసాదం అందుబాటులో లేకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు ప్రసాదాలు అడిగితే ఆలయ సిబ్బంది దురుసుగా వ్యవహరించడంతో నేరుగా ప్రసాదం తయారీ కేంద్రం దగ్గరకు వచ్చి ఓ భక్తుడు ఆందోళనకు దిగాడు .ప్రసాదం కోసం గంటల తరబడి క్యూ లైన్లో నిలుచున్న కానీ ప్రసాదం లభించకపోవడం తో భక్తులు ఆగ్రహావేశాలకు గురయ్యారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో వఆలయ అధికారులు విఫలమయ్యారని అని భక్తులు ఆరోపించారు. లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు.





# సమాజ సేవకు ప్రతీక చలివేంద్రాలు

## ఎమ్మెల్యే కెపి వివేకానంద

**అక్షిత ప్రతినిధి / గాజులరామారం:**
125 డివిజన్ గాజుల రామారం డివిజన్‌లోని హెచ్ఏఎల్ కాలనీలో శుక్రవారం శ్రీ లలితా భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కేపీ వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పి విప్‌గా ఉన్న ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందించడం అత్యంత గొప్ప సేవ అని తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అనే భావనతో చలివేంద్రాల ఏర్పాటు చేయడం ద్వారా దాహార్తిని తీర్చడం పుణ్యకార్యమని ఆయన అన్నారు. ముఖ్యంగా ఎండ తీవ్రత మిగతా.. 2లో

- తెలంగాణ సాయుధ పోరాటాలకు స్ఫూర్తి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




# ఉద్యమ జ్వాల కొమురయ్య

**జనగామ, అక్షిత బ్యూరో:**
దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి విప్లవ వీరుడు అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలి పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూమి, భూక్తి, విముక్తి కోసం ప్రజల్లో స్ఫూర్తి నింపారని అన్నారు

సాయుధ పోరాటంలో కొమురయ్య వీర మరణం పొందడంతో గ్రామాల్లోని ప్రజల్లో చైతన్యం కలిగి, తెలంగాణ ఉద్యమాలకు నిజాం పాలనపై పోరాటాలు కొనసాగించడానికి స్ఫూర్తిగా మిగతా.. 2లో

# పోరాటానికి ప్రేరణ కొమురయ్య

- దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ మహనీయుడికి జిల్లా మిగతా.. 2లో



# కట్టుదిట్టంగా క్యాతన్‌పల్లి ఎన్నిక

- మున్సిపాలిటీ పరిధిలో సెక్షన్ 163 అమలు
- ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆంక్షలు
- ఎన్నికల వేళ కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



మందమర్రి, అక్షిత ప్రతినిధి: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నిర్వహించనున్న చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల సందర్భంగా సెక్షన్ 163 బిఎన్‌ఎస్‌ఎస్ యాక్ట్ అమల్లో ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు అమల్లో కొనసాగుతాయని ఆయన వెల్లడించారు. ఈ సమయంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ప్రశాంతమైన వాతావరణాన్ని భంగం కలిగించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడడం, గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా చోటుచేసుకున్నట్లయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టపరమైన అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే ఎవరూ కర్రలు, కత్తులు, తుపాకులు లేదా ఇతర మారణాయుధాలతో సంచరించరాదని పేర్కొన్నారు. మైకులు, లౌడ్‌స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, సభలు నిర్వహించడం, ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం కూడా నిషేధితమని చెప్పారు. సెక్షన్ 163 అమలు సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధంగా ప్రకటనలు, ప్లకార్డులు, గుర్తులు ప్రదర్శించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, అటవీ శాఖ అధికారులు, కేంద్ర బలగాలు, హోమ్‌గార్డులు, ఎస్‌పీఓలకు ఈ ఆంక్షలు వర్తించవని తెలిపారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన పక్షంలో, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# పోరాటానికి ప్రేరణ కొమురయ్య

మొదటిపేజీ తరువాయి..

గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అధికారులు, కురుమ సంఘం ప్రతినిధులు నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన త్యాగం ప్రజల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటానికి ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహానుభావుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, కురుమ సంఘం ట్రస్ట్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎగుర్ల అశోక్, మహిళా అధ్యక్షురాలు కర్రె పావని, మీసా రమాదేవి, బీసీ సంఘం నాయకురాలు గుంటి స్వరూపతో పాటు కురుమ సంఘం నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమ జ్వాల కొమురయ్య

మొదటి పేజీ తరువాయి..

దొడ్డి కొమురయ్య నిలిచారన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ బిసి సంఘాల నాయకులు దొడ్డి కొమురమ్య చిత్రపటానికి పూలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ యం. లక్ష్మీనర్సింహ రావు, ఎబిసిడిఓ రవిందర్, జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు డి. మల్లికాంబ,జె. మల్లేష్,

కె. రమేష్, యస్. అంజనేయులు, వి.చక్రపాణి, యం. సాంబయ్య, పి.హరీష్, బి.వెంకయ్య మల్లయ్య, యన్. కుమారస్వామి, సిహెచ్. వీరస్వామి, గోప ఫండర్ జిల్లా అధ్యక్షులు కె. పరుశరాములు, మేకల సమ్మయ్య, ఎం కృష్ణమూర్తి,డి సిద్దయ్య గౌడ్ , యం.శ్రీనివాస్, కె. మధుసుధన్, ఎన్. సోమయ్య, బి.సిద్దలు, వివిధ బిసి కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# సమాజ సేవకు ప్రతీక చలివేంద్రాలు

మొదటి పేజీ తరువాయి..

పెరుగుతున్న ఈ కాలంలో ప్రజలకు తాగునీరు అందించడం సమాజ బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, శ్రీ లలితా భక్త మండలి సభ్యులు ప్రమీలా, లక్ష్మీ సామ్రాజ్యం, విజయలక్ష్మి, కళ్యాణి, అనిత, ధనలక్ష్మి, సంధ్య, సుమతి, అరుణ, భారతి పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు ఆంజనేయులు, డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ చలివేంద్రం ద్వారా కాలనీ ప్రజలకు తాగునీరు అందించడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా శ్రీవాణి విద్యాలయ వార్షికోత్సవం

యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్: భువనగిరి పట్టణంలోని శ్రీవాణి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో 2వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీవాణి విద్యా సమితి అధ్యక్షులు




పులిమామిడి బాలకృష్ణా రెడ్డి, ఎంపాలా బుచ్చి రెడ్డి, బోగు మాధవరెడ్డి, పులుగం నర్సింహా రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవాణి విద్యా సంస్థ స్వచ్ఛంద సంస్థగా పనిచేస్తోందని, లాభాపేక్ష లేకుండా సభ్యులు సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహి



స్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల భవిష్యత్ దృష్ట్యా శ్రీవాణి విద్యాలయంలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. శ్రీవాణి విద్యాలయం ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా ఎదుగు తోందని, ఇక్కడ చదివే విద్యార్థులు ఉన్నత స్థానాలను అధి రోహించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమా లను జిల్లా స్థాయిలో నిర్వహించాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విజన్ 2047తో మహబూబ్‌నగర్ అభివృద్ధి

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి: మహబూబ్‌నగర్ పట్టణాన్ని భవిష్యత్తులో ఒక సమగ్ర, ప్రణాళికాబద్ధమైన నగరంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2 సంవత్సరాల 3 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ, గతంలో ఎన్నడూ ఎవ్వరూ ఊహించని విధంగా మహబూబ్‌నగర్ ను ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్లు, ట్రిపుల్ ఐటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ఎన్నో ఉత్తమ విద్యాసంస్థలు పట్టణానికి తెస్తున్నాం అని, కొత్తగా వచ్చే విద్యా సంస్థల ద్వారా ఇతర జిల్లాల నుంచి విద్యార్థుల రాక పెరిగి, రెంటల్ హౌసింగ్, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు. తాగునీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు మరియు అర్బన్ ప్లానింగ్ రంగాలలో సమగ్ర ప్రణాళికలు చేపడుతున్నారు.

మహబూబ్‌నగర్ పట్టణాన్ని మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి అసెంబ్లీ లో బిల్లు పెట్టి పాస్ చేయించామని, దీని ద్వారా పట్టణంలో పెద్ద స్థాయి అభివృద్ధి జరగడమే కాకుండా ప్రాజెక్టులకు అవసరమైన నిధులు సైతం సులభంగా లభించే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చెందిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల




నుంచి అధిక నిధులు పొందే మార్గం సుగమం అయిందని అన్నారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జనాభా 3 లక్షల 30 వేలు ఉందని, 2047 వరకు సుమారు 5 లక్షల జనాభా పెరిగే అవకాశం ఉందని , దానిని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ పట్టణానికి రోజుకు సుమారు 40 మీణ నీటి అవసరం ఉండగా, 20-30 మీణ మాత్రమే అందుబాటులో ఉందని, లీకేజీలు, పంపింగ్ సమస్యలు కూడా నీటి సరఫరాను ప్రభావితం చేస్తున్నాయన్నారు. కొన్ని అభివృద్ధి ప్రాజెక్టులకు భూసేకరణ అవసరం ఉన్నందున ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన పరిహారం అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు ఎస్.శేఖర, పెద్ద గొల్ల నర్సింహులు, రమేష్ రెడ్డి,కిషన్ నాయక్, విట్టల్ రెడ్డి, యాదగిరి, నాయకులు శాంతన్న యాదవ్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
శనివారం । 4 । ఏప్రిల్ । 2026



## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కౌన్సిల్ నూతన సభ్యులు

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:**
మహబూబ్ నగర్ బార్ కౌన్సిల్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కొత్తగా ఎంపికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు సభ్యులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ ఎన్నికపై ఆనందం వ్యక్తం చేస్తూ, బార్ కౌన్సిల్ అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, న్యాయ వ్యవస్థ బలోపేతానికి చేపట్టనున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, న్యాయవాదులు సమాజంలో న్యాయం నిలబెట్టే కీలక వర్గమని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందేలా, న్యాయపరమైన అవగాహన పెంపొందేలా బార్ కౌన్సిల్ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించ డంలో ముందుండాలని కోరారు. అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన బార్ కౌన్సిల్ సభ్యులు తమ పదవులను సమర్థవంతంగా నిర్వహించి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శు భాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో బార్ కౌన్సిల్ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించడానికి తాను సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, పిపి సుదర్శన్ రెడ్డి, బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు వెంకటయ్య, సభ్యులు మమత, విష్ణు వేద, వంశీకృష్ణ, కృష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

### ఏప్రిల్ 19న ప్రగతి ఎంక్లేవ్ పార్క్‌లో మహా కార్యక్రమం..

**మియాపూర్ అక్షిత ప్రతినిధి:**
మియాపూర్ బాలాజీ నగర్ బస్తి పరిధిలోని మియాపూర్ విలేజ్, ప్రగతి ఎంక్లేవ్, అరబిందో కాలనీ, దత్త సాయి ప్రాంతాల ప్రజల ఐక్యంతో, వచ్చే ఏప్రిల్ 19వ తేదీన ప్రగతి ఎంక్లేవ్ పార్క్‌లో “హిందూ సమ్మేళనం” ఘనంగా నిర్వహించేందుకు ప్రముఖులు నిర్ణయం తీసుకున్నారు.

ఈ మహా కార్యక్రమం ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించబడుతుండగా, ప్రాంతీయంగా విశేష ఉత్సాహం నెలకొంది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక ప్రముఖులతో కూడిన తాత్కాలిక కమిటీ ఏర్పాటైంది. కమిటీ సభ్యులు..

ఎ.రామప్రభూ, బండారు మోహన్ ముదిరాజ్, యలమంచి ఉదయ్ కిరణ్, సమ్మేట ప్రసాద్, భాస్కర్ గౌడ్ రాచమల్ల, సతీష్ గౌడ్, శ్రీశైలం ముదిరాజ్, పల్లె మురళి, నడిమిటి కృష్ణ, కేశవ రావు , లోకేష్, రవి కృష్ణ,



శ్రీమతి దుర్గ మోహన్, మన్నే నరేందర్ ముదిరాజ్, అమర్ చంద్, బండారి రాఘవేంద్ర, రాజశేఖర్, స్వామి, షెల్లా అశోక్ కుమార్, శ్రీ రెడ్డి, సుబ్బారావు, తాంద్ర రామచందర్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, అమ్మర్, పరమేశ్వర్, గోల్కొండ వెంకటేష్ తదితరులు.

కార్యక్రమ ముఖ్యాంశాలు: స్వామీజీ,ప్రముఖ వక్తల ఆధ్యాత్మిక ప్రవచనాలు.

హనుమాన్ చాలీసా సామూహిక పఠనం

సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలలో విజేతలకు బహుమతుల ప్రదానం.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## మృతుని కుటుంబానికి అండగా 2010-11 బ్యాచ్ విద్యార్థులు

### 5000 రూపాయలు ఆర్థిక సహాయం

**వలిగొండ/ అక్షిత న్యూస్:**
వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన పల్లెర్ల నరసింహ అకస్మాత్తుగా మరణించడంతో పులిగిల్లలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 2010 -11 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. తమకు తోచినంత సహాయాన్ని చేసి ఇంకా మానవత్వం ఉందని నిరూపించారు. కష్టకాలంలో కుటుంబానికి చేసిన సహాయాన్ని కుటుంబంతో పాటు వారిని గ్రామస్తులు అభినందించారు. వివరాలలోకి వెళితే వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన పల్లెర్ల నరసింహ (38)గ్రామానికి చెందిన అనే యువకుడు అకస్మాత్తుగా మరణించాడు. మృతుడు నరసింహ కు భార్య శిరీష తో పాటు పింకీ, పప్పీ, దిల్ ముగ్గురు కూతుర్లు ఉన్నారు. నరసింహ కుటుంబాన్ని పోషిస్తూ ఎంతో ఆనందదాయకంగా ఉన్న సమయంలో విధి వక్రీకరించి అకస్మాత్తుగా నరసింహ మరణించడం జరిగింది. దీనితో అతని కుటుంబం ఆపదలో ఉందని తెలుసుకొని అదే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11లో పదవ తరగతి చదువుకున్న మహేష్, అనిల్, శ్రీధర్, నవీన్, మల్లేష్, అనిల్,



పరమేష్ ,సాయి, వినోద్ కుమార్, నవీన్, వెంకటేష్, భరత్ లు మానవతా దృక్పథంతో సహాయం అందించి ఆదుకోవాలని సంకల్పించారు. అందుకోసం వారంతా కలిసి 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మానవతా దృక్పథంతో సహాయం చేసిన వారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల అనూష మల్లేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దామెరలో తూతూ మంత్రంగా గ్రామసభ

### -ప్రజా పాలన 99 ప్రగతి ప్రణాళిక లక్ష్యాలు గాలికొదిలిన అధికారులు

**నాంపల్లి, అక్షిత న్యూస్:** నాంపల్లి మండల పరిధిలోని దామెర గ్రామంలో ప్రజా పాలన 99 ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా నిర్వహించిన గ్రామసభ తూతూ మంత్రంగా సాగిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయిప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన ఈ సమావేశం కేవలం పేరుకే నిర్వహించారనే విమర్శలు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి.

గ్రామసభకు చాలా మంది గ్రామస్తులు హాజరు అయినప్పటికీ ప్రజల అభిప్రాయాలను కూడా అధికారులు పట్టించుకోలేదని వారు వాపోతున్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చ జరగాల్సిన చోట కేవలం కాగితాలపైనే సమావేశం ముగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి

ప్రజా పాలన 99 ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో పారదర్శకత ప్రజల భాగస్వామ్యం సమస్యల పరిష్కారం వంటి లక్ష్యాలు ఉన్నప్పటికీ దామెర గ్రామంలో అవి పూర్తిగా నీరుగారినట్లయ్యాయి గ్రామంలోని తాగునీటి సమస్య రోడ్ల దుస్థితి విద్యుత్ సమస్యలు వంటి ముఖ్యమైన అంశాలు చర్చకు రాకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేసింది. గ్రామసభ అంటే ప్రజల వేదిక కానీ ఇక్కడ అది కేవలం



అధికారుల కార్యక్రమంగా మారిపోయింది. అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరల నిర్వహించే గ్రామసభలను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

### దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి భావి తరతరాలకు అందించాలి

### ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:**
తెలంగాణ సాయుధ పోరాటంలో రైతాంగ హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా గ్రీన్ బెల్ట్, పద్మావతి కాలనీలో ఆయన విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. తొలి తెలంగాణ ఉద్యమం సమయంలో ఆయన చేసిన త్యాగం, స్ఫూర్తి మలి తెలంగాణ



ఉద్యమానికి దారిదీపంగా నిలిచిందని గుర్తుచేశారు. వెట్టిచాకిరి, దోపిడీ వంటి సామాజిక అన్యాయాలపై ఆయన సాగించిన పోరాటం ఫలితంగా ప్రజలకు న్యాయం చేకూరిందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలో ప్రజా ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం ఆయనకు అందిస్తున్న నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రాజు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, కుర్వ సంఘం అధ్యక్షులు సూద నర్సింహులు,శాంతన్న యాదవ్, నగర కార్పొరేటర్లు నర్సింహులు యాదవ్, విట్టల్ రెడ్డి, తిరుమల వెంకటేష్, బిసి సంక్షేమ శాఖ అధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నారసింహుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం దంపతులు

### పూర్ణకుంభంతో ఘన స్వాగతం
### స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహణ
### వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాల అందజేత
### ప్రజల సుఖసంతోషాల కోసం ఎమ్మెల్యే ఆకాంక్ష



**యాదగిరిగుట్ట /అక్షిత న్యూస్:** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం పూర్ణకుంభంతో అర్చక స్వాములు ఆయనను ఆహ్వానించారు. అనంతరం స్వయంభూ నారసింహుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈఓ భవాని శంకర్ స్వామివారి తీర్థ ప్రసాదాలను, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గ అభివృద్ధికి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, పొతంశెట్టి వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఎన్సీపీ ఎన్వైసీ నూతన నియామకాలు

### -మద్దిశెట్టి చేతుల మీదుగా బాధ్యతల అప్పగింత





**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఎన్సీపీ పార్టీ–ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని బంగారయ్య ఫంక్షన్ హాల్లో నూతన బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వైసీ ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు నియామక పత్రాలను తమ చేతుల మీదుగా అందజేశారు.

ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుట్టబంతి హరిబాబు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదుల రవి. పాలేరు అసెంబ్లీ ఇన్‌చార్జ్ –బానోత్ శ్రీనివాస్. సత్తుపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ –పలగాని శ్రీనివాస్ గౌడ్. వైరా అసెంబ్లీ ఇన్‌చార్జ్ –భూక్య రవి నాయక్. ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ – సురే సీతారాములు

మండల నియామకాలు:

తిరుమలాయపాలెం మండలం అధ్యక్షులు –పేరం మచ్చ గిరి. కార్యదర్శి –వరద సత్యనారాయణ–

కుసుమంచి మండలం అధ్యక్షులు–బాల్నే మధుకర్ కార్యదర్శి పేరం వెంకటేశ్వర్లు. ఖమ్మం రూరల్ మండలం

అధ్యక్షులు–కొట్టే కృష్ణ

కార్యదర్శి నోసిన సునీత. రఘునాథపాలెం మండలం

అధ్యక్షులు–బానోత్ శ్రీనివాస్ కార్యదర్శి జాగంటి ఉమా. కామేపల్లి మండలం

అధ్యక్షులు–ధరావత్ సురేష్ కార్యదర్శి మాలోవత్ అశోక్. కారేపల్లి మండలం

అధ్యక్షులు ఈదుల రవి కార్యదర్శి ఎలుక స్వరూపఈ కార్యక్రమంలో డా. సామ్యూల్ రెడ్డి (స్టేట్ హానరరీ అడ్వైసర్ ఎన్వైసి), డా. రఘువీర్ రెడ్డి (స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ ఎన్వైసి) టి లలిత కుమారి (స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్, ఎన్వైసి), రాజులపాటి ఐలయ్య (స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్,ఎన్వైసి)బీసీ జేఏసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెరుగు వేంకట రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ సాయుధ పోరాట
# తొలి అమరుడికి నివాళి

**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య వారసుడు దొడ్డి చంద్రం, ఉప్పలపాడు సర్పంచ్ చిన్నం బీరప్ప,ఆత్మకూర్ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, మజ్జిగ రాంబాబు,కేమిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పులిమామిడి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణం

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని పులిమామిడి గ్రామంలో ఎల్లవేళలా మహిళలకు వెన్నంటే ఉంటానంటున్న వార్డు మెంబర్ అలువల అనురాధ అశోక్, సర్పంచ్ చొరవతో పులిమామిడి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణంలో లో భాగంగా స్లాబ్ వేయటం ఎంతో సంతోషంగా ఉందని అనురాధ అశోక్, చేపటం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్, ఉపసర్పంచ్ పాపగల్ల రాములు, వార్డు మెంబర్ పాపగల్ల మహేష్, జల ప్రవీణ్, అనేగొని మహేశ్వరి, వెంకయ్య, బట్టు. శ్రీవాణి, మల్లేష్, యువనాయకులు రెవెల్ల సాయి, తదితరులు పాల్గొనారు.

### రైతాంగ పోరాటంలో కీలకపాత్ర
# పోషించిన దొడ్డి కొమురయ్య
### - వరంగల్ కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** కలెక్టరే ట్‌లో శుక్రవారం జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొము రయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి లతో కలిసి కొమురయ్య




చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమంలో దొడ్డి కొమురయ్య కీలకపాత్ర పోషించారని ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవి, జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమశాఖాధికారి పుష్పలత, బిసి సంఘ ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మళ్ళీ ఆడపిల్లేనని భార్య, ఇద్దరు కూతుళ్లను
# స్విమ్మింగ్ పూల్‌లో తోసి హత్య

**వరంగల్, అక్షిత బ్యూరో:** హనుమకొండ జిల్లా, ఐనవోలు మండలం, పున్నేలులో మానవత్వాన్ని మరిచిన దారుణ ఘటన చోటుచేసుకుంది. మళ్ళీ ఆడపిల్ల పుడుతుందనే అనుమానం, అబార్షన్‌కు భార్య అంగీకరించలేదనే కోపంతో భర్త అజారుద్దీన్ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది.



మూడు నెలల గర్భిణిగా ఉన్న భార్యను, తన ఇద్దరు కుమార్తెలను సొంత స్విమ్మింగ్ పూల్‌లో తోసి హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అనంతరం ఈ ఘటనను ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఈ దారుణానికి పాల్పడే ముందు స్విమ్మింగ్ పూల్ వద్ద ఉన్న సీసీ కెమెరాలను ఆఫ్ చేసి, ముందస్తు ప్రణాళికతో నేరానికి దిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. భర్త అజారుద్దీన్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇక మృతురాలి బంధువులు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో పున్నేలు గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. అలాగే, ఈ కేసులో లింగ నిర్ధారణ జరిగిన అనుమానంతో సంబంధిత వైద్యుల కోసం కూడా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

### తప్పిన పెను ప్రమాదం
### విద్యుత్ తీగలు తగిలి గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ దగ్ధం

**వలిగొండ /అక్షిత న్యూస్:** వలిగొండ మండలం పులిగిల్ల గ్రామం నుండి భువనగిరి మండలం రుస్తాపురం గ్రామానికి గడ్డి కట్టలతో వెళ్తున్న ట్రాక్టర్ అగ్ని ప్రమాదంలో కాలి పోయింది. పులిగిల్ల నుంచి శుక్రవారం ట్రాక్టర్‌తో గడ్డి తరలిస్తున్న నేపథ్యంలో గ్రామ శివారులోని చెరువు వద్దకు వచ్చే సరికి విద్యుత్ తీగకు గడ్డి తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.



కాగా ట్రాక్టర్ డ్రైవర్ చాకచక్యంగా పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ట్రాక్టర్ నిలిపేసి ఇంజన్ తప్పించడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ వైర్లు తగలడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు వాపోతున్నారు



# మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి

**-ఏప్రిల్ 6న ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలపై జరిగే గద్దర్ ఫౌండేషన్ సభను జయప్రదం చేయండి.**

**బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న హైదరాబాద్ లో జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలపై రాష్ట్ర స్థాయి సభను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిలుపునిచ్చారు. గద్దర్ ఫౌండేషన్ పోస్టర్ ను శుక్రవారం రాయపోల్ అంబేద్కర్ సర్కిల్లో విడుదల చేశారు.

ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు గద్దర్ అన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కాల్పులు జరిగిన రోజున గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సభను నిర్వహిస్తారని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని తెలిపారు. ఏప్రిల్ 6న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటల నుండి జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాల సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ప్రజా సంఘాల నాయకులు పుట్ట రాజు, సతీష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా చూస్తాం

**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**దుబ్బాక, అక్షత ప్రతినిధి:**

పేదలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల మనిషి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.తొగుట మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులు బట్టికారి రమ్య బాల నరస గౌడ్, బట్టికారి లావణ్య స్వామి గౌడ్, మంగలి భారతమ్మలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంటిలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, తోగుట సర్పంచ్ పాగాల శోభ, కొండాల్ రెడ్డి ,మాజీ ఎంపీపీ గంట రేణుక రవిందర్, ఎల్లారెడ్డిపేట గ్రామ మాజీ సర్పంచ్ బుర అనిత నర్సింలు గౌడ్, సిద్ది శ్రీనకర్ రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ నారాయణరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ చిలివేరి రాంరెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, బూస నిరంజన్ రెడ్డి, కూచి మహిపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, పంది రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయికుమార్, సర్పంచ్ బక్క కనకయ్య,ఉప సర్పంచ్ నూనె శ్యామల, వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ కరుణతో సర్వం సుసాధ్యం

**భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు**

**రెవరెండ్ ఫాదర్ కస్పారెడ్డి**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రేమ కరుణ సహనంతో సర్వం సుసాధ్యం చేయవచ్చని నిరూపించిన ఏకైక వ్యక్తి యేసు ప్రభువు అని సూర్యాపేట ఆర్సీఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ కస్పారెడ్డి పేర్కొన్నారు.పరిశుద్ధ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిర్మల చర్చి ఆధ్వర్యంలో సిలువ దారి ఏసుక్రీస్తు చివరి రోజులను నాటక రూపంగా ప్రదర్శించారు.చర్చ వద్ద ప్రారంభమైన పరిశుద్ధ సిలువ మార్గం కార్యక్రమం అంబేద్కర్ బొమ్మ,శంకర్ విలాస్,గాంధీ బొమ్మ, కొత్త బస్టాండ్ నుండి మరల కల్వరికొండ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు మరణానికి సంబంధించిన 14 గుర్తులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా కస్పారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని పాపముల నుండి విముక్తులు చేసేందుకు క్రీస్తు ప్రభువు సిలువపై మరణం పొందాడని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు పాపాల నుండి విముక్తులు కావాలని సూచించారు.ఏసు ప్రభువు కల్మషం లేకుండా జీవించి శారీరకంగా మరణించినా తిరిగి పునరుత్థానుడయ్యారని తెలిపారు. ప్రజలు యేసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారి పట్ల ప్రేమానురాగాలను



కలిగి,క్షమాగుణం ఆప్యాయత అనురాగాలను కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలను త్యజించి ప్రభు చూపించిన సన్మార్గం మార్గంలో నడవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఇతర ఫాదర్ లు,నిర్మల సిస్టర్స్, ఏవియం సిస్టర్స్,కాన్సిల్ మెంబెర్స్ ముక్కలా మర్రెడ్డి,వల్లమల్ల బాలాస్వామి, పిండిగ అజయ్, నాగటి ఏసుదాసు, బంధ శ్యాంసన్, పట్టేటి బాల శౌరి, పాండురంగీ బాలరాజు,గోపి కిరణ్, కతోలిక విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ సాధనకు పునాది

**-దొడ్డి కొమరయ్య 99వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులుబాసిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య చేసిన త్యాగం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ప్రతి ఒక్కరూ వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు దొడ్డి కొమరయ్య 99 వ జయంతి సందర్భంగా పండితాపురం గ్రామంలో చిత్రపటానికి మల్లి బాబు యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3 న సాధారణ గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించి

నిజాం జాగిర్దారుల బలవంతమైన వెట్టి చాకిరి నిర్మూలన కొరకు తెలంగాణ సాధన కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో కేవలం 19 ఏళ్లకే చిన్న వయసులోనే ప్రాణాలను పణంగా పెట్టి తొలి



అమరవీరుడ య్యాడని నాడు ఆయన చూపిన త్యాగం మనందరకు స్ఫూర్తి అని అందుకే మనం తెలంగాణ స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామని దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు మేమంతా కట్టుబడి ఉన్నామని వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు జి రవి చింతల పెద్ద వెంకయ్య అల్లిక బక్కయ్య శీలం పుల్లయ్య పాటిబండ్ల ప్రసాదు మల్లికార్జున్ నరేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.క్రైస్తవ మతంలో అత్యంత పవిత్రమైన ఈరోజు. మానవాళి పాపల విముక్తి కోసం క్రీస్తుకు శిలువ వేయబడిన దినం.

సమాధి నుంచి సజీవంగా వచ్చిన తర్వాత క్రీస్తును ఆరాధిస్తూ. గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం)ను జరుపుకుంటున్నారు. పవిత్రమైన ఈరోజున క్రైస్తవ సోదరులు ఉపవాసం ఉండి చర్చిల్లో నాటి నుంచి నేటి వరకు ప్రార్థనలు చేస్తున్నారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.

అన్ని మతాలు శాంతి సమరస్యాలను కోరుకుంటున్నాయని.. ప్రజలంతా



శాంతితో సుఖ సంతోషాలతో ఉండాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ... వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారని కిచ్చెన్న కొనియాడారు.

# చెరువుల పునరుజ్జీవనం పనులు ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

**6 కోట్ల వ్యయంతో అమృత్ 2.0 పథకం కింద చెరువుల అభివృద్ధి**

**వరంగల్, అక్షిత బ్యూరో:** అమృత్ 2.0 పథకం కింద పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో సుమారు రూ. 6 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నగరంలోని దేశాయిపేట చిన్నవడ్డే పల్లి చెరువు, ఉర్సుగుట్టలోని రంగ సముద్రం చెరువుల పునర్జీవనం కల్పించే పనులను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్లు సురేష్ జోషి, మరుపల్ల రవి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# మానస వార్షికోత్సవం "హంగామా 2026"
# వేడుకలతో మారుమోగిన జగిత్యాల...

**జగిత్యాల అక్షితబ్యూరో:** ఫోక్ నుండి రెట్రో వరకు కళల హరివిల్లు జగిత్యాల జిల్లా కేంద్రంలో విద్యా,సాంస్కృతిక రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు "హంగామా 2026...రారండోయ్ వేడుక చూద్దాం.." పేరిట అద్భుతంగా, అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ మహోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రజిత రావు , చైర్మన్ శ్రీమతి రమాదేవి రవీందర్ రావు , శ్రీమతి మౌనిక హరిచరణ్ రావు గ సంప్రదాయ దీప ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమ ప్రారంభం నుంచే ఆహ్లాదకర వాతావరణం నెలకొని, హాజరైన ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది.


ఈ సందర్భంగా డైరెక్టర్లు శ్రీధర్ రావు , శ్రీ హరిచరణ్ రావు బియ్యాల , శ్రీ సుమన్ రావు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, వారి భవిష్యత్తు కోసం ప్రేరణాత్మక సందేశాలు అందించారు.

ఉదయం ప్రారంభమైన ఈ వేడుకలు సాయంత్రం వరకు ఉత్సాహభరితంగా కొనసాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఫోక్ నృత్యాలు భారతీయ సంప్రదాయ సౌందర్యాన్ని ప్రతిబింబించగా, క్లాసికల్ ప్రదర్శనలు కళాత్మక నైపుణ్యాన్ని చాటి చెప్పాయి. రెట్రో థీమ్ ప్రోగ్రామ్స్ ప్రేక్షకులను గత స్మృతుల్లోకి తీసుకెళ్లగా, ఆధునిక నృత్యాలు యువత ఉత్సాహాన్ని ప్రతిబింబించాయి. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, మరియు సృజనాత్మకత స్పష్టంగా కనిపించింది.

వేదిక అలంకరణ, ఆకర్షణీయమైన లైటింగ్, సంగీత సమన్వయం అన్ని కలిసిమెలిసి ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. ప్రేక్షకుల నుండి ప్రతి కార్యక్రమానికి ఘనమైన చప్పట్లు వెల్లువెత్తాయి.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి, వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం మాత్రమే కాకుండా, సంస్కృతి మరియు విలువల పట్ల గౌరవాన్ని పెంపొందించే దిశగా మానస స్కూల్ చేస్తున్న కృషి మరోసారి ప్రతిఫలించింది.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మరియు నిర్వాహకుల సమిష్టి సహకారంతో ఈ వేడుకలు ఘన విజయం సాధించాయని నిర్వాహకులు తెలిపారు. మొత్తానికి జగిత్యాలలో ఈ వార్షికోత్సవం ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక సంబరంగా నిలిచింది అని పలువురు అభిప్రాయం వ్యక్తపరుస్తు అభినందించారు



## జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే : కప్పటి పాండురంగారెడ్డి

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ. జగతికి శాంతి సందేశమిస్తూ క్రీస్తు కల్వరిగిరిపై శిలువనెక్కిన రోజు గుడ్ ఫ్రైడే పాపభూయిష్టమైన నరుడి దుష్ప్రవర్తన త్యాగపూరితం, ప్రేమ పూరితం కావాలని, శాంతియుత సమాసజం కోసం, మానవాళి పట్ల ప్రేమ. నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం జీసస్ జీవితం. జీసస్ సన్మార్గ జీవితాన్ని మానవజాతికి తెలియజేయడం కోసం తన రక్తాన్ని చిందించిన యేసు జీవితం ఆదర్శంగా తీసుకోని ప్రేమతో జీవిద్దాం. ఏసు త్యాగానికి అదే సార్థకత గుడ్ ఫ్రైడే ఆంతర్యం ఇదే

ప్రతి ఇల్లు, ప్రతి హృదయం ఆనందంతో నిండాలని ఆ భంగవంతుని కరుణా కటాక్షములు మీపై కురవాలని ఆశిస్తూ. క్రైస్తవ సోదర సోదరీమణులందరికి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ మొదటి చైర్మన్ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్**

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:**

ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో, కొంతమంది యువత తక్కువ సమయంలో, సులువుగా డబ్బులు సంపాదించాలని ఆశించి క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇలాంటి బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా నష్టపోయి, జీవితాలు నాశనం చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో తీవ్ర నిరాశకు గురై ఆత్మహత్యలకు



పాల్పడే ప్రమాదం కూడా ఉందని, దీంతో కుటుంబాలు తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించారు.

క్రికెట్ బెట్టింగ్స్ చట్టరీత్యా నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. అలాగే బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఈ మాయలో పడకుండా జాగ్రత్తపడాలని, తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఎస్పీ గారు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచి, వారి రోజువారీ కార్యకలాపాలను గమనించాలని సూచించారు. మ్యాచ్‌ల సమయంలో పిల్లల్లో ఏవైనా అనుమానాస్పద మార్పులు గమనిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

క్రికెట్ వంటి ఆటలను వినోదంగా మాత్రమే చూడాలని, వాటిని బెట్టింగ్‌ల కోసం ఉపయోగించకూడదని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ, సుందరీకరణ

**- అందుగుల చెన్నకేశవులు**

**అక్షిత ప్రతినిధి, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి తహసిల్దార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘాలు, దళిత సంఘాలు, విద్యార్థి సంఘాలు కలిసి కొండమల్లపల్లి కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ పునర్నిర్మాణం కోసం సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. అన్ని సంఘాల వాళ్ళు ఏకాభిప్రాయానికి వచ్చి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు విగ్రహం చుట్టూ 25 ఫీట్ల రేడియస్ లో పునర్ నిర్మించాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది.



దీనికి సంబంధించి గౌరవ కొండమల్లేపల్లి మండల ఎమ్మార్వో, సి ఐ, ఎస్సై, ఎన్ హెచ్ ఎ ఐ డి ఈ, ఈ సమావేశంలో పాల్గొని విగ్రహం చుట్టూ 25 ఫీట్ల రేడియస్ తో వెంటనే పనులు ప్రారంభించి ఏప్రిల్ 14 లోపు ప్రహరీ గోడను పునర్నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. పచ్చటి గడ్డి లైటింగ్ కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమన్వయ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏదుల ఎల్లయ్య మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం కొండమల్లేపల్లి అధ్యక్షులు అందుకుల చెన్నకేశవులు, ఉపాధ్యక్షులు అందుల అనిల్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాదెపాకు జగదీష్,వీజుఖీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులి కంటి భాస్కర్, పోతెం సహదేవులు,శ్రీను,ఎర్ర యాదగిరి, ప్రశాంత్ గుణశేఖర్ ,వాసు, సమతా సైనిక్ దళ్ ప్రసాద్, హరి, ఏకుల సురేష్, సతీష్, గ్యార యాదగిరి తదితరులు పాల్గొనడం జరిగింది.



# దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి

**దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల అక్షితబ్యూరో:** దొడ్డి కొమురయ్య నేటి యువతరానికి స్ఫూర్తి అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ



99వ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణ ధర్మపురి రోడ్డు లో విజయపురి కాలనీలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, AMC చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,జిల్లా నాయకులు, కురుమ సంఘం సభ్యులు,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శుక్రవారం చత్రపతి శివాజీ మహారాజ్ గారి 346వని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం త్రి సరణ్ పంచశీల, బుద్ధ వందన ఆలపించారు. ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా చత్రపతి కొనసాగించిన పరిపాలన, బ్రిటిష్ వారి నుండి భారతేశానికి పట్టిన బానిస సంఖ్యల విముక్తి కోసం చత్రపతి శివాజీ మహారాజ్ పోరాడిన పోరాటాన్ని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, భారతీయ బౌద్ధ మహా సభ వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, అంబెడ్కర్

సంఘం ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, దుర్గం దొందుజి శ్యామ్ రావు, కార్యదర్శి ప్రతాప్ రాంటేంకే, మొట మహర్లు శ్యామ్ రావు లహుకి దుర్గే, రాజేశ్వర్ ఉప్రె, బౌద్ధ ఉపాసకులు పాండుజి, నాయకులు బలవంత, ప్రకాష్, సమత సైనిక దళ్ యువకులు స్వాగత్, ప్రశాంత్,

తిరుపతి, సురేష్, ప్రవీణ్, పలక్రావు, ప్రసాద్ వేకటి లు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం

**వలిగొండ /అక్షిత న్యూస్:** తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య కురుమ 99వ జయంతిని వలిగొండ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కురుమ సంఘం నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొని దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధించాలని, కురుమ కులస్థులు సంఘటితంగా ఉండి రాజకీయంగా ఎదగాలని, మన హక్కులు కాపాడుకోవాలని కోరడం



జరిగింది. ఈ కార్యక్రమంలో వారు రేగు బీరప్ప , ఈతప రాములు, ఈతప నరసింహా, ఎమ్మె మల్లేష్ కంకల కిష్టయ్య, బీసీ నాయకులు సాయిని యాదగిరి, రామచంద్రు, మల్గ నాగులు, కొక్కల శ్రీనివాస్, మోటె సత్యనారాయణ, రేగు శ్రీధర్, ఉలిపే పాండు, రేగు మల్లికార్జున్, కౌడె కృష్ణ, ఎమ్మె లింగస్వామి, మల్గ నరేష్, ఈతప నరేశ్, కౌడె నరేష్, మోటే సాయి, ఉలిపే లోకేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కొండగట్టు దర్శనానికి వస్తున్న అంజన్న భక్తులకి రోడ్డు ప్రమాదం

**జగిత్యాల అక్షితబ్యూరో:** భూపాలపల్లికి చెందిన హనుమాన్ మాల ధరించిన ఐదుగురు భక్తులు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధికి కారులో బయలుదేరారు. వాహనం జగిత్యాల మండలం తక్కళ్లపల్లి సమీపంలోకి రాగానే ముందు టైరు పేలడంతో అదుపుతప్పిన





కారు వేగంగా వెళ్లి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురికి గాయాలు కాగా ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు... క్షతగాత్రులు భూపాల్ పల్లి జిల్లా మహదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందినవారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:** నారాయణ పేట జిల్లా జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 99వ జయంతి



కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టరేట్ ఏవో శ్రీధర్ బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్‌వో రషీద్‌లతో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఏ వో శ్రీధర్ మాట్లాడుతూ

దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ..

ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ వసతి గృహాల వార్డెన్లు రేణుక, మంజుల, జ్యోతి, అన్వేష్ ,ముస్తఫా, శివ, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

## నేడు రవీంద్రభారతిలో మణిప్రసాద్ అరంగేట్రం...

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** దశాబ్దాల తర్వాత హైదరాబాద్‌లో ఒక పురుష విద్యార్థి అరంగేట్రం జరగడం విశేషం. మయూరి డాన్స్ అకాడమీ గురువు వైదేహి సుభాష్ శిష్యుడు మణి ప్రసాద్ అరంగేట్రంఏప్రిల్ 4 శనివారం సాయంత్రం 5:30 గంటలకు ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్ర భారతిలో జరుగుతుంది. మణి ప్రసాద్ తొమ్మిది సంవత్సరాల వయసులో నాట్య సాధన ప్రారంభించి, గత 14 సంవత్సరాలుగా క్రమశిక్షణతో అభ్యసిస్తూ ఈ అరంగేట్రం అనే ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారు. గురువు వైదేహి సుభాష్ మార్గదర్శకత్వంలో సంప్రదాయ మార్గం ప్రకారం పుష్పాంజలి నుండి తిల్లానా వరకు వివిధ నృత్యాంశాలు ప్రదర్శించనున్నారు. ప్రదర్శనలో ముఖ్య ఆకర్షణగా లతాంగి రాగంలో "కొంజుం చడంగై" వర్ణం ఉంటుంది. ఇందులో పరమేశ్వరుని మహిమ, హాలా హల విషాన్ని గ్రహించి లోకాలను రక్షించిన నీలకంఠుడి తత్త్వం, అలాగే పంచభూతాల వైభవం భావప్రధానంగా ఆవిష్కరించబడుతుంది. భారతీయ శాస్త్రీయ నాట్యకళల పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ అరుదైన కార్యక్రమానికి కళాభిమానులు విచ్చేసి ఆశీర్వదించవల సిందిగా నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు.



## నిజమైన పేద వర్గాలకు న్యాయం చేయండి

### ప్రజా పాలన వేదికగా మంత్రి, జిల్లా కలెక్టర్‌కు వినతి

### రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్‌కు లబ్ధిదారుల జాబితా అందజేసిన కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామిద

**వరంగల్, అక్షిత బ్యూరో:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ పరిధిలో ఉన్న పేద వర్గాలను గుర్తించకుండా కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని సొంత ఇంటిలో ఉంటున్నట్లుగా, మున్సిపల్ పారిశుధ్య కార్మికులుగా అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కూలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా, శిథిలావస్తులు కులుటకు సిద్ధంగా ఉన్న గోల పెంక ఇండ్లను పక్కాభవనాలుగా తప్పుడు సర్వే చేసి వ్రాసుకున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన సిబ్బంది అనాలోచిత విధానాలు ఉన్నతాధికారుల తప్పుడు సర్వే కారణంగా డివిజన్లో అర్హులైన అనేకమంది పేదవర్గాలు నష్టపోయారు.

వీరందరి వివరాలు సేకరించి మరల వారు చేస్తున్నటువంటి కూలి పనులు, కూలుటకు సిద్ధంగా ఉన్న ఇండ్లు, కిరాయి ఉంటున్న వారి వివరాలు సేకరించి మళ్లీ సర్వే చేయించి ఇండ్లు మంజూరి చేయించినప్పటికీ అధికారులు ఇంకా ఇండ్ల పనులు ప్రారంభించడం లేదని బుధవారం ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి వినతిపత్రం సమర్పించారు.

అత్యంత వెనుకబాటులో ఉన్న 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ దళితవాడకు సంబంధించి పేద వర్గాలు ఉన్నటువంటి ప్రాంతంలో తప్పుడు సర్వే చేయడం వల్ల అనేక మంది నష్టపోతున్న కారణంగా నిజమైన సర్వేజయించి అధికారులకు వివరాలు సమర్పించినప్పటికీ నిజమైన లబ్ధిదారులకు ఇంకా ఇండ్ల మంజూరి ఇచ్చిన పనులు ప్రారంభించకపోవడం పట్ల స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఈ విషయమై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా పట్టించుకోవడంలేదని కార్పొరేటర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాష్ట్రమంత్రికి వివరాలతో కూడిన విజ్ఞాపన పత్రం సమర్పించారు.

### స్పందించిన మంత్రి కలెక్టర్

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ నిజమైన లబ్ధిదారులకు నష్టం జరిగితే వెంటనే పరిశీలించి వారి ఇండ్లు ప్రారంభిస్తామని ఇండ్లు లేని పేదవారందరికీ సొంత ఇంటి కలను నిజం చేయడమే ప్రజా పాలన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. లబ్ధిదారులందరికీ వెంటనే ఇండ్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అర్హత కలిగిన పేద ప్రజలు తమకు జరిగిన నష్టాన్ని విన్నవించేందుకు సభలో పాల్గొన్నారు.





# రాసిమెట్ట ఆశ్రమోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హరిత

### విద్య బోధన సౌకర్యాలపై కలెక్టర్ ఆరా

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత శుక్రవారం జైనూర్ మండలంలోని రాసిమెట్ట బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మొదట ఆశ్రమోన్నత పాఠశాలలోని కూరగాయలస్టోర్ రూమ్, మరుగుదొడ్లు,బాత్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నీటి వసతి, మెను ప్రకారంగా భోజన వసతి కల్పిస్తున్న రాలేదా అని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్య బోధన సరిగా జరుగుతుందా ఉపాధ్యాయులు సమయ వేళలు పాటిస్తున్నరా, లేదా అనే విషయాలపై విద్యార్థులతో ఉపాధ్యాయులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని 100% ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ కె హరిత కోరారు. విద్యార్థుల ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు సమయవేలల పాటించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ చేసే సమయంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు అనిత లేకపోవడంతో హెచ్ఎం ఎటు వెళ్లారని కలెక్టర్ ఉపాధ్యాయులకు అడగగా హెచ్ఎం కుమార్కి జ్వరం రావడంతో ఇప్పుడే ఆసుపత్రికి వెళ్లిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్య బోధన సక్రమంగా బోధిస్తున్నారని కలెక్టర్ విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టపడి ఒక లక్ష్యంతో చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు కోరారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో పాఠశాల ఉపాధ్యాయులు హ డలెత్తిపోయారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వర్కర్లు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సులో పోగొట్టుకున్న నగలు, నగదు బ్యాగ్ అందజేత

**జగిత్యాల అక్షితబ్యూరో:** మంచిర్యాల జిల్లా లక్షట్టిపేట పోలీసులు బస్సులో ఒక మహిళ తన బ్యాగును మరిచిపోగా అట్టి బ్యాగును గుర్తించి పోగొట్టుకున్న మహిళకు అందించినారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దోనురుకు చెందిన కొల్లూరి భాగ్యలక్ష్మి అనే మహిళ పని నిమిత్తం ఉట్నూరు వెళ్ళింది. అక్కడ పని ముగించుకొని తిరిగి అదిలాబాదు నుండి మంచిర్యాల వెళ్లే ఆదిలాబాద్ డిపో బస్సు ఎక్కి లక్షట్టిపేట బస్టాండ్ లో దిగింది. ఆమె దిగిన తర్వాత తన బ్యాగ్ బస్సులోనే మరిచిపోవడంతో వెంటనే లక్షట్టిపేట పోలీసులకు సమాచారం అందజేసింది. లక్షట్టిపేట బ్లూ కోర్టు విధులు నిర్వహిస్తున్న ఎంబడి సత్యనారాయణ, రాజేందర్ లు వెంటనే బస్టాండ్ చేరుకొని బస్సు వివరాలు సేకరించి మంచిర్యాల డిపో మేనేజర్ మాట్లాడి మహిళా మరిచిపోయిన బ్యాగును తిరిగి తెప్పించి బాధితురాలికి అప్పగించారు. పోగొట్టుకున్న మహిళ బ్యాగులో బంగారంతో పాటు నగదు కూడా ఉండడంతో తనవి తాను తిరిగి పొందడంతో ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసుల సేవల పట్ల బాధితురాలు సంతోషం వ్యక్తం చేసింది


# జూనియర్ సివిల్ జడ్జి ఫలితాల్లో ప్రతిభ చాటిన సుకన్య

### సాధారణ కుటుంబం నుంచి న్యాయస్థానానికి సుకన్య ప్రయాణం



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** పట్టుదల, కృషి ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని మరోసారి నిరూపించింది రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కలువల సుకన్య. ఇటీవల విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాల్లో ఆమె విజయం సాధించి ప్రతిభను చాటుకుంది.క్యాతనపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు రాంనగర్‌కు చెందిన కలువల నిర్మల రమేష్ దంపతుల చిన్న కుమార్తె సుకన్య, సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ, ఉన్నత లక్ష్యంతో కృషి చేసి న్యాయశాఖలో ప్రముఖమైన జూనియర్ సివిల్ జడ్జి పదవిని అందుకుంది.ఆమె సాధించిన ఈ విజయం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు మాత్రమే కాకుండా స్థానిక ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టుదల, కష్టపడే తత్వం ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా జయించవచ్చని సుకన్య విజయం మరోసారి చాటి చెప్పింది.

# శ్రీ శ్రీ శ్రీ కృత్య ప్రత్యంగిరా దేవి కోటి మహా యజ్ఞమహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల





**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల నాదర్గుల్ డివిజన్ సిరిపురం యాదయ్య గ్రౌండ్స్ లో శ్రీ శ్రీ శ్రీ సదాపూర్ణ కృత్య ఆనందం తంత్రి అయ్యర్ ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి శ్రీ శ్రీ శ్రీ కృత్య ప్రత్యంగిరా దేవి కోటి మహా యజ్ఞ మహోత్సవానికి మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... దేశం, రాష్ట్రం ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ఈ మహాయజ్ఞం నిర్వహించడం ఎంతో శుభప్రదమని తెలిపారు.

ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొంది స్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ లక్ష్మణ్, బిజెపి ఉపాధ్యక్షులు సైదులు, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, మల్లేష్, బీజేవైఎం నాయకులు సతీష్ నంద వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీరెల్లి గ్రామ ప్రజలు బహిరంగ మలవిసర్జనకు వెళ్లరాదు

### గ్రామసభలో సర్పంచ్, గౌని. కవిత రాధాకృష్ణారెడ్డి తీర్మానం

**గద్వాల,అక్షిత న్యూస్:** బహిరంగ మలవిసర్జన నేరం ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బీరెల్లి గ్రామ ప్రజలకు నమస్కరిస్తూ తెలియజేయడమేమనగా బీరెల్లి గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్య వంతమైన, అత్యంత సుందరీకరంగా, తీర్చిదిద్దడానికి బీరెల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా చేయడం పారిశుద్ధ్యం గ్రామపంచాయతీ ముఖ్యమైన విధి అని తెలిపారు.



ఆరు నెలల్లో పైలెట్ గ్రామంగా బీరెల్లి గ్రామ ప్రజల భాగస్వామ్యంతో బీరెల్లి గ్రామపంచాయతీని బహిరంగ మలవిసర్జన, మరియు వ్యర్థ రహిత గ్రామంగా మార్చడం గ్రామపంచాయతీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

అంతేకాకుండా బీరెల్లి గ్రామంలో ప్రతి ఒక్కరూ గ్రామమును పరిశుభ్రతను తమదిగా భావించినట్లు చేయడం గ్రామపంచాయతీ విధి అని తెలిపారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేటట్లు చేయడమే కాక దానిని వాడుకునేటట్లుగా చేయడం కూడా గ్రామ పంచాయితీ బాధ్యత అని అన్నారు. బహిరంగ మలవిసర్జన పర్యావరణాన్ని కలుషితం చేస్తుంది. ఆరోగ్య సమస్యలు వ్యాధులకు కారణమవుతుంది అన్నారు. ప్రతి ఒక్కరం మరుగుదొడ్లనే వాడుదాం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు కుందాం.

# నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

### ప్రత్యేక వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ గోధ రెడ్డి

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు నాయిని విశాల్ రెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ గోదా విష్ణు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యమని చెప్పారు. సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా పెద్ద వ్యాధులను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

